| a) | There is substantial difference between the C.O.S to domestic category between CPDCL and SPDCL (Rs.5.44/ unit & Rs.6.12/unit). | Licensees have submitted ARR filings and tariff proposals as per Regulation 4 of 2005 and the formats determined by APERC. |
| b) | C.O.S for temporary service (LT supply and public lighting is the same) we request the DISCOMs to explain this anomaly. We also note that whereas temporary services in HT supply (Rs.5.80) which is at the higher end in the cost range in HT Supply not unexpectedly but why is it much lower in the LT category in terms of cost. | Cost of service varies with the consumer mix of different categories depending on their sales and load. Consumer mix are different from Discom to Discom.<br>Cost of service depends on sales, coincident demand, class load factor and expenditure allocated to that category.<br>The Form-13 in Page no. 305 of NPDCL ARR filing was submitted as additional information to ARR and was also kept in Licensee's website.<br>As per National Tariff Policy, the Cross Subsidy Surcharge has to be determined based on avoided cost |
| c) | FORM No. 12 in PAGE No. 294- Shows that C.O.S is zero and consequently the cost of service is equal to the tariff. We are unable to understand this form. Can DISCOMS EXPLAIN THIS? | |
| d) | The cross subsidy if calculated by reducing the average realization per unit from the C.O.S. instead of using marginal purchase price per unit will in our opinion give an idea of dis-proportionate cross subsidy borne by different class of consumers (Page 80). We would request the DISCOMs to explain why they have adopted this method which in our | |

<table>
<tr><th>Sl. No.</th><th>Objections / Suggestions</th><th>Reply</th></tr>
<tr><td></td><td>opinion is giving incorrect picture.</td><td rowspan="6">methodology. In view of this, the has filed proposal for determination of cross-subsidy surcharge for Open Access transactions. The licensee has adopted the methodology stated in the National Tariff Policy for determination of the cross-subsidy surcharge.<br>Cost of service depends on sales, coincident demand, class load factor and expenditure allocated to that category.</td></tr>
<tr><td>e)</td><td>We also note that with similar patterns in commercial services in CPDCL& SPDCL , the C.O.S in CPDCL for domestic is Rs.5.59 (CPDCL ) as compared to Rs. 6.12 (SPDCL) with lower class load factors in CPDCL and similar commercial losses as SPDCL in this category a Rs. 0.43 Ps difference indicates<br>i) Lack of rigor in developing the model for cost to serve.<br>ii) incorrect basis for estimating the costs.</td></tr>
<tr><td>f)</td><td>The class load factors also significally vary between the DISCOMs especially in the HT 132 KV category, where the load factors make significant difference in costs (Page 107)<br><table><tr><th>Category</th><th>APCPDCL</th><th>APSPDCL</th></tr><tr><td>HT-I 11 KV</td><td>81%</td><td>100%</td></tr><tr><td>HT-I 33 KV</td><td>81%</td><td>98%</td></tr><tr><td>HT-I 132 KV</td><td>85%</td><td>95%</td></tr></table>It is not clear as how SPDCL can project a load factor of 100% fir 11KV and also to how this can comedown for higher voltages. Further, the trend is exactly the reverse in CPDCL (higher losses for higher voltages)</td></tr>
<tr><td>g)</td><td>The commercial loss factor projected for domestic tariff at 47% is very high.</td></tr>
<tr><td>i)</td><td>The marginal purchase price used in the cross subsidy calculation is Rs.5.31 whereas the average unit cost of supplying the customer of CPDCL is estimated at Rs.5.37/unit.</td></tr>
<tr><td>j)</td><td>The cost of service for Category-VI and Category VIII is the same though there are variations in commercial losses projected Rs.5.44.</td></tr>
<tr><td>4.</td><td>Cost of purchases<br>The cost of purchases from NTPC (SR) is Rs.2.23 for 2012-13 and Rs.2.24 for 2013.-14. Whereas VTPS stage IV, a more recent and modern plant the cost incurred is estimated at Rs.4.88/unit. This may be compared with cost per unit is Rs.3.31 in VTPS I, II, and III. Understandably, fixed costs are higher for the newer unit (Rs.1.38/unit vs. Rs.0.53/unit). It is not clear as to how variable costs can be higher for a more modern plant (page 153). APERC is urged to look into the reasons for such dramatic difference between variable purchase prices from the same generating facility.<br>Is there any rational explanation to explain such substantial difference in the cost of purchase.</td><td rowspan="2">The annual fixed costs for all APGENCO existing stations has been considered as per the projections of APGENCO for FY 2013-14. The variable costs of APGENCO stations for FY 2013-14 have been considered at 10% escalation over actual variable costs during H1 of 2012-13</td></tr>
<tr><td>5.</td><td>The total revenue/cost ratio (page 102) gives a fair idea as to how the industrial consumers are bearing the brunt of the increase in tariff. The domestic tariff to cost is 86%, whereas</td></tr>
</table>

| Sl. No. | Objections / Suggestions | Reply |
|---|---|---|
| | the HT supply customers are bearing in excess of 150%. There is a need to re-visit the tariff propositions to ensure that it is not so skewed as it is now while subsidized customers meaning agricultural and certain categories of BPL etc., are fully deserve the Government subsidy. While paying consumers cannot be asked to cross subsidize beyond what is mandated in the NTP. | |
| | We have noted that year after year the cross subsidy that is being borne by the Industrial consumers is on the increase contrary to the mandate of NTP. | |
| | All the objections taken above are without prejudice to one another. | |

## Replies to the Objections / Suggestions raised by the objectors Sl. No.135

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 1. | విద్యుత్ షాక్‌లకు గురి కాకుడా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. బాదితులకు పరిహారం అందించడంలో నిర్లక్ష్యం వహించుచున్న అధికారుల పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.<br>గ్రామములో చాల చోట్ల సింగల్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేసినారు. సబ్-స్టేషన్ నుండి వచ్చు విద్యుత్ తీగలతో పాటు ఎర్తింగ్ తీగను వేయాలి. బదులు ప్రతి సింగల్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దనే ఎర్తింగ్ ఇచ్చారు. అందుకు నాణ్యమైన వైర్లను పరికరములను వాడలేదు. ఎర్తింగ్ చేసిన చోట బొగ్గు, ఉప్పు కావలసినంత వేయాలి ఆపని చేయలేదు. ఎర్తింగ్ చేసిన చోట తేమ ఉండాలి. చాల చోట్ల తేమ ఉండటం లేదు. | విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండటానికి సంస్థ పరంగా లూజు లైన్లను, లూజు స్పాన్ల మధ్యలో స్థంభాలను వేసి స్పేసర్స్‌ను ఉపయోగించి సరిచేయడం జరుగుతుంది. AB స్విచ్ఛ్ బ్లేడ్లను సరి చేయడం కాలంచెల్లిన తీగలను మార్చడం వంటి చర్యలను తీసుకోవడం జరుగుతున్నది. ఇది నిరంతర ప్రక్రియ. నిధుల లభ్యతను బట్టి సింగల్ ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర ఎర్త్ వైర్లను మార్చడం జరుగుతుంది. గ్రామాలకు 24 గంటల విద్యుత్ ను ఇవ్వడమే లక్ష్యంగా గ్రామాలలో సింగల్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడమైనది. ఒక్కొక్కో ట్రాన్స్‌ఫార్మర్లకు రెండు GI లేదా CI పైపులు వేసి బెంటోనైట్ డర్‌ను ఎర్త్ గుంతలలో నింపి (మంచి ఎర్తింగ్ కొరకు) వేయటం జరుగుతుంది. రైతులకు 7 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడమే మొదటి ప్రా న్యతగా భావించి , క్యాటగిరిలైన పరిశ్రమలు, గృహ వినియోగం మరియు వాణిజ్య అవసరాలు మొదలైన వాటికి కోతలు విధిస్తూ డిమాండ్ తగ్గిస్తూ వ్యవసాయ రంగానికి 7 గంటల విద్యుత్ ను అందించడానికి సంస్థ కృషి చేయుచున్నది. డిమాండ్ తగినంత సరఫరా లేకపోవడం వలన కొంత ఇబ్బంది ఉన్నమాట వాస్తవము. Grid సామర్థ్యాన్ని బట్టి విద్యుత్ ఇవ్వాల్సిన కారణంగా ఖచ్చితమైన వేళలను పాటించడం కష్టం. విద్యుత్ పొదుపు చర్యలు మరియు ప్రమాదాల నివారణకై |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | విద్యుత్ సదస్సులు మరియు సబ్-స్టేషన్ కమిటీ సమావేశాలలో వినియోగదారులకు అవగాహన కల్పించడం జరుగుచున్నది. గౌరవ వినియోగదారుడు కుడా ప్రమాదాల నివారణకై తగు జాగ్రత్తలు వహించి సంస్థకు సహకరించగలరు. |
| | ఈ లోపాల కారణంగా -వోల్టేజి కరెంట్ వచ్చినప్పుడు ఎర్తింగ్ వైరు ద్వారా భూమి లోకి పోవడం లేదు. ఇండ్లలో వైర్లు కాలిపోవుచున్నవి. గోడలకు, టీవిలకు, ఫ్యాన్లకు విద్యుత్ పరికరములు అన్నింటికీ విద్యుత్ స్విచ్ బంద్ చేసిన అవి ప చేయుచున్నవి. షాక్‌లు కూడా వచ్చుచున్నవి. ల్లాలో ఈ విధంగా మరణించిన వారు చాల మంది ఉన్నారు.<br>రైతులకు సరిపోను విద్యుత్ అందించకపోవడం వలన రైతుల మీద విపరీతముగా ఒత్తిడి ఉంటుంది. ట్రాన్స్ ఫార్మర్లు సరిఅయిన బధ్రత రీతిలో లేకపోవడం, విపరీతముగా విద్యుత్ ట్రిప్పులు అవ్వడ, విద్యుత్ వేళలు సమయపాలన పాటించక పోవడం, రైతులకు విద్యుత్ రాత్రి వేళలందు ఇవ్వడం వలన కూడా షాక్‌లతో పాటు, పాముకాటుకు గురికావడం, బావిలో పడటం, బురదలో పడి మరణించడం కుడా జరుగుతున్నవి.<br>ఇవి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలముగా జరుగుతున్నా మరణములు అయితే వారికి పరిహారం అందించడంలో కుడా అధికారులు నిర్లక్ష్యం వహించుచున్నారు. "విద్యుత్ ఉత్పత్తి సరఫరా తదితర ప్రాంతాల్లో ఎవరైనా వ్యక్తి లేదా పశువు షాక్ మరణిస్తే సంబంధిత జూనియర్ ఇంజనీర్ 24 గంటలలోగా సమాచారం ఇవ్వాలని, అలా సమాచారం 48 గంటలకు పైగా ఆలస్యం చేస్తే అతని పై మూడు వేల వరకు జరిమానా విధించాల్సి వస్తుందని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ ఉత్తర్వులు జారి చేసినారు." | వ్యవసాయ విద్యుత్ కు అధిక ప్రాధాయతనిస్తూ ఇతర క్యాటగిరిలైన పరిశ్రమలు, గృహావసరాల విద్యుత్ కు కోతలు విధిస్తూ వ్యవసాయానికి 7 గంటల విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది.<br><br>డిస్కాంల లోపం వల్ల జరిగే ప్రమాదాలలో మరణించిన వారికి రూ. ఒక లక్ష మరియు పశువులకు రూ.3 వేల చొప్పున నష్ట పరిహారమును క్షేత్ర స్థాయి సిబ్బంది రిపోర్టులను పరిశీలించి చెల్లించడం జరుగుతుంది. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
| --- | --- | --- |
| | | |
| | AEలు, DEలు ప్రిలమనరి లు డిటైల్డ్ లు వ్రాయక పోవడం వలననే, మరణించిన కుటుంబములో సగం మందికి పరిహారం అందడం లేదు. లు వ్రాయని AE, DEలపై మీరు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారు. | సంబందిత అధికారుల పై చర్య తీసుకోనబడుతుంది. |
| 2. | నుండి మీటర్ డబ్బా వరకు విద్యుత్ వినియోగదారులే కనెక్షన్ తీసుకుంటున్నారు. నాసిరకమైన వైరు వాడటం, సపోర్ట్‌గా వాడుతున్న ఇనుప తీగ రోజులకే తెగిపోవడం, సరి అయిన ఎత్తు లో వైరు గుంజక పోవడం, రేకులకు కట్టడం, బట్టలు ఆరవేసే తీగను ఒకే కు కట్టడం వలన ప్రమాదాలు జరుగుచున్నవి. నివారించాలంటే ప్రజలకు ఇట్టి సౌకర్యం సైతం ట్రాన్స్ ఎందుకు కల్పించకూడదు. | రాజీవ్ గాంధి గ్రామీణ విద్యుదీకరణ పథకం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంభాలకు రూ.125 లకే విద్యుత్ మీటరు, నాణ్యమైన సర్వీసు వైరు, మీటరు బోర్డు, ఫ్యూజు మరియు హోల్డర్ సహా ఇవ్వడం జరుగుతున్నది. సుమారు 4 లక్షల కుటుంభాలకు ఈ కనెక్షన్లను ఇవ్వడం జరిగింది. |
| 3. | వ్యవసాయమునకు ఉచిత విద్యుత్ సంస్థ బరిస్తుందా? ప్రభుత్వం చేల్లిస్తుందా? ఇప్పటి వరకు రైతులకు సంవత్సరముల వారిగా ఇచ్చిన ఉచిత విద్యుత్ విలువ ఎంత? ప్రభుత్వ సంస్థకు చెల్లిస్తే సంవత్సరముల వారిగా ఎంత చెల్లించినది. | రాష్ట్ర ప్రభుత్వ ఉచిత విధానమును అనుసరించి గౌరవ కమీషన్ వారిచే ఆమోదించిన నిబంధనల ప్రకారం లై ఉచిత విద్యుత్ ను సరఫరా చేయటం జరుగుతుంది. ప్రభుత్వం వారు వ్యవసాయ రంగానికి అందించు ఉచిత విద్యుత్ కు సంబంధించిన సబ్సిడీ రూపంలో భరించడం జరుగుతుంది. గౌరవ కమీషన్ వారు ఆమోదించిన ధరల ఉత్తర్వుల ప్రకారం NPDCL లోని వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం భరించిన సబ్సిడీ త్తం ఈ క్రింద తెలుపబడినది.<br><br>సం. \| 2004-05 \| 2005-06 \| 2006-07 \| 2007-08 \| 2008-09<br>సబ్సిడీ (రూ. ట్లు) \| 164.37 \| 384.96 \| 463.58 \| 420.93 \| 466.74 |

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>అభ్యంతరములు / సూచనలు</th><th>సమాధానములు</th></tr>
<tr><td></td><td></td><td>
<table>
<tr><th>సం.</th><th>2009-10</th><th>2010-11</th><th>2011-12</th><th>2012-13</th><th></th></tr>
<tr><td>సబ్సిడీ (రూ. ట్లు)</td><td>733.78</td><td>811.30</td><td>945.90</td><td>1578.90</td><td></td></tr>
</table>
</td></tr>
<tr><td>4.</td><td>జల యజ్ఞం ఎత్తిపోతల పదకమునకు ఇప్పుడున్న పరిస్థితులలో సరిపోను విద్యుత్ అందించగలమా? అందించలేకపోతే భవిష్యత్తు ఆలోచన ఏమిటి? ఈ సంవత్సరము విద్యుత్ రేటు ప్రకారం జలయజ్ఞంకు అవసరమైన విద్యుత్ విలువ చెప్పగలరు.</td><td>NPDCL పరిధిలోని ఎత్తిపోతల పథకాలకు కావలసిన విద్యుత్ ను అందించగలము. 2013-14 సం. ప్రభుత్వ ఎత్తిపోతల పథకాల క్రింద అవసమైన విద్యుత్ ను 421 MU గా మరియు వ్యయము 194 కోట్లు గాఅంచనా వేయడమైనది.</td></tr>
<tr><td>5.</td><td>చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పదకమునకు మొత్తం ఎంత విద్యుత్ అవసరం ఉంటుంది. ఈ సంవత్సరము రేటు ప్రకారము యొక్క సంవత్సరము వాడే విద్యుత్ మొత్తం విలువ ఎంత?</td><td>2013-14 సం. సమగ్ర ఆదాయ ఆవశ్యకత మరియు ధరల ప్రతిపాదనలలో HT-4 ప్రభుత్వ ఎత్తిపోతల క్రింద దేవాదుల ఎత్తిపోతల పథకానికి 210 MU విద్యుత్ అవసరమైతుందని మరియు విలువ రూ.92 కోట్లు గా అంచనా వేయడమైనది.</td></tr>
<tr><td>6.</td><td>విద్యుత్ పొదుపుగా వాడాలి అని ప్రచారం చేయుచున్నారు. విద్యు పొదుపుగా వాడేందుకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? గుండ్రాటి బల్బులు నిషేధం లాంటివి.</td><td>విద్యుత్ పొదుపు లో గంగా NPDCL ఈ క్రింది చర్యలు తీసుకోవడం జరుగుతుంది.<br>o వినియోగదారుల విద్యుత్ బిల్లు పై విద్యుత్ పొదుపు సూక్తిని ముద్రించడం.<br>o రైతు సదస్సు, రైతు చైతన్య యాత్ర మరియు వినియోగదారుని మొదలైన వాటిలో విద్యుత్ పొదుపు పై కరపత్రాలు ముద్రించి వినియోగదారులను చైతన్య పరచడం<br>o వ్యవసాయ రంగంలో HVDS ను అమలుచేయడం<br>o అధిక లోడు కలిగిన 11 kV మరియు 33 kV ఫీడర్లను వేరు చేయడం<br>o నూతన సబ్-స్టేషన్లను నిర్మించుట</td></tr>
</table>

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | o DTR పై లోడు సమతుల్యము ఉండే విధముగా చూడటం |
| 7. | థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి వలన విపరీతముగా పర్యావరణం కాలుష్యం అవుతుంది. నివారించేందుకు జెన్ ఉత్పత్తి కేంద్రాలలో వచ్చు ఆదాయంలో పర్యావరణం మెరుగు కోసం ఎంత వాడుతున్నారు. (సింగరేణి ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులలో వచ్చు ఆదాయంలో 12 శాతము పర్యావరణము మెరుగు కోసము వాడుతున్నాము అని లెక్కలు చూపుతున్నారు). | NPDCL పరిధిలోని అంశము కాదు. |
| 8. | విద్యుత్ ఉత్పత్తిలో ప్రైవేటు సంస్థలది 20% వాటా ఉంది, 30% రెవెన్యుని ప్రైవేటు వర్గాలు లాక్కుంటున్నాయి. నివారించేందుకు తీసుకుంటున్న చర్యలు తెలుపగలరు. | ద్యుత్ కొనుగోలు విషయంలో కుడా APERC వారు సూచించిన ధరలకనుగుణంగా విద్యుత్ సంస్థలు కావలసిన విద్యుత్ ను కొనుగోలు చేయు చున్నవి. అట్టి విద్యుత్‌ను పారదర్శకమైన కాంపిటీటి బిడ్డింగ్ ద్వారానే కొనుగోలు చేయబడుచున్నది |
| | వ్యక్తిగతముగా కూడా సలహాలు, సూచనలు విన్నవించదల్చుకున్నను. ఇంకా వివరములు కూడా తెలియజేయగలను. | |

## Replies to the Objections / Suggestions raised by the objectors Sl. No.136

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 1. | విద్యుత్ టారిఫ్ రెట్ల పెంపుదల పై | |
| (ఎ) | విద్యుత్ డిస్కాంలు బహిరంగ ప్రకటనలో కేటగిరి-1లో గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్ పై ప్రస్తు తం టెలిస్కోపిక్ విహానం అమలులో వుంది. -టెలిస్కోపిక్ విధానం అములులో వుంది. -టెలి స్కోపిక్ విధానంలోకి మార్చాలని డిస్కాంలు ప్రతిపాదించాయి. వలన గృహ వినియోగదారులపై తీవ్ర భారం పడుతుంది. ఉదా. 0-50 యూనిట్లు వాడుకుంటే రూ.77/-లు కడితే 50 కన్నా ఒక్క యూనిట్ రూ.130/- పైగా అవుతున్నది. 0-100 యూనిట్లు వాడుకుంటే రూ.260/-లు వుంటే ఒక్క యూనిట్ రూ.560/-లకి పై గా కట్టా ల్సి వుంటుంది. ఇది పేద, దిగువ మధ్య తరగతి ప్రజల పై విపరీత భారం మోపడం తప్ప మరేమీ కాదు. అందువలన గత తేలి స్కోపిక్ పద్ధతినే అమలులో వుండునట్లు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాము. | 2012-13 ధరల ఉత్తర్వులలో ఒప్పందపు లోడు ఆధారంగా రెండు ఉప-విభాగాలు ఏర్పాటు చేయడమైనది. తదుపది గౌరవ కమీషన్ వారు ప్రభుత్వం వారిచే భరించిన అదనపు సబ్సి ఆధారంగా ఒప్పందపు లోడ్ 500 వాట్స్ కంటే ఎక్కువ ఉండి నెలకు 100 యూనిట్ల వినియోగం ఉన్న వినియోగదారులకు టెలిస్కోపిక్ పద్ధతి ద్వారా 0-50 యూనిట్ల లబ్ధి చేకూర్చడమైనది. ప్రస్తు తమున్న గృహ వినియోగపుదారు స్లా బ్ విధానం సంక్లిష్టంగా ఉంది<br>లైసెన్సీ హేతుబద్ధమైన ధరల ధానములో భాగంగా గృహ వినియోగదారుల క్యాటగిరికి ప్రస్తు తమున్న టెలిస్కోపిక్ విధానము స్థా నములో -టెలిస్కోపిక్ విధానమును ప్రతిపాదించడమైనది. తక్కువ చెల్లి ంపు సామర్ధ్యం గల వినియోగదారులను దృష్టిలో పరగణలోకి తీసుకోని నెలకు 0-50 యూనిట్లు విద్యుత్ వినియోగం చేయు వారి ప్రస్తు తంఉన్న ధర యూనిట్ కు రూ.1-45 చొప్పున కొనసాగించుటకు ప్రతిపాదించడమైనది.<br>-టెలిస్కోపిక్ విధానంలో నెలలో వినియోగదారుడు వినియోగించిన విద్యుత్ వినియోగం ఆధారంగా చెల్లించవలసిన ధర ఆధారపడుతుంది. ఈ విధానం అధిక ధర చెల్లించకుండా |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | ఉండుటకు తక్కువ విద్యుత్ వినియోగం చేసే విధంగా వినియోగదారులను ప్రోత్సహిస్తుంది మరియు తక్కువ వినియోగం ఉన్న వినియోగదారులు ప్రభుత్వ సబ్సిడీ పొందుతారు.<br>అదనంగా నాన్-టెలిస్కోపిక్ విధానము వినియోగదారుడు విద్యుత్ పొదుపు మార్గాలను అనుసరించుటకు ప్రోత్సహిస్తుంది తద్వారా గ్రిడ్ స్థాయి డిమాండ్ తగ్గి పీక్ లోడ్ కాలములో లైసెన్సీ గ్రిడ్ డిమాండ్ సమర్ధవంతంగా నిర్వహించుటకు వీలుకలుగుతుంది. |
| ( ) | కేటగిరి LT-VI (A) క్రింద చిన్న గ్రామా పంచాయితీలకు గతంలో యూనిట్‌కు రూ.2-37 పైసలుండగా నేడు 5-24 పైసలకు పెంచాలని ప్రతిపాదించారు. వలన చిన్న గ్రామా పంచాయితీల పై మోయలేని భారం పడుతున్నది. ముఖ్యంగా చిన్న గ్రామ పంచాయితీలు లైట్లు, మంచినీటి సరఫరా చేయలేని స్థితికి పరిస్థితి వస్తున్నది ఇప్పటికే గ్రామా పంచాయితీలకు రావాల్సిన కేంద్ర గ్రాంటులు రాక ఆర్థిక ఇబ్బందులలో కురుకున్న గ్రామ పంచాయితీలపై ఇది మోయలేని భారమవుతుం . అందువలన గత టారిఫ్ కొనసాగించాలని కోరుతున్నాము. | గ్రామా పంచాయితీలకు ఆదాయ లబ్యత తక్కువగా ఉంటుందనే అంశం పరిగణ లోకి తీసుకోని గ్రామా పంచాయితీలకు ప్రత్యేక ఉప విభాగము LT-VI (A)ను ఏర్పాటు చేసి ఇతర స్థానిక సంస్థలైన నగర పాలికలు, మున్సిపాల్టీలు మరియు కార్పోరేషన్ల కంటే తక్కువ విద్యుత్ ఛార్జీలు ఉండే విధంగా ప్రతిపాదించడమైనది. |
| 2. | ఇంధన సర్-ఛార్జీలు<br>డిస్కాంలు 2008-09, 2009-10, 2010-11 సంవత్సరాలకు ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజల పై రూ.10,895 కోట్లు మోపడం జరిగింది. ఇంధన సర్- భారం ప్రజల పై పడడానికి ప్రధానంగా ప్రభుత్వ విధానాలు కారణం. విద్యుత్ ను రాష్ట్రంలో ఉత్పత్తి చేసుకొనే అవకాశాలు ఉన్నప్పటికీ | గౌరవ కమీషన్ వారు జారీ చేసిన నియమాలను అనుసరించి ధరల ఉత్తర్వులో ఆమోదించిన ఇంధన వ్యయానికి వాస్తవంగా వెచ్చించిన ఇంధన వ్యయానికి మధ్య గల వ్యత్యాసమును ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రతిపాదించడం మరియు గౌరవ కమీషన్ వారు బహిరంగ విచారణ నిర్వహించి జారీ చేసిన |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
| --- | --- | --- |
| | వాటి పై శ్రద్ధ పెట్టకుండా ఎక్కువ ధరకు కరెంటు కొనడం, బొగ్గు, గ్యాస్ ధరలు పెరిగినయనే కారణం చెబుతూ ప్రజల పై భారాలు మోపడం సరికాదు. ప్రభుత్వ విధానాల వలన, డిస్కాంల వైఫల్యం వలన ఇంధన సర్-ఛార్జీలను ప్రతిపాదించడం వలన వినియోగదారులు ఆర్థికంగా నష్ట పోతున్నారు. అందువలన ఇంధన సర్-ఛార్జీల పై ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించు కోవాల్సిందిగా కోరుతున్నాము. | ఉత్తర్వులను అనుసరించి వినియోగ దారుల నుండి ఇంధన సర్దుబాటు చార్జీలను వసూలు చేయటం జరుగుతుంది. |
| 3. | వ్యవసాయానికి విద్యుత్ సరఫరా<br>వ్యవసాయానికి 23% విద్యుత్‌ను వినియోగిస్తున్నట్లు డిస్కాంలు చూపించాయి. రాష్ట్రంలో ఈ సంవత్సరం సుమారుగా 5 లక్షలకు పైగా వ్యవసాయ కనెక్షన్లు కరువు వలన వినియోగంలో లేదు. అయినా వినియోగం జరిగినట్లు చూపడం అన్యాయం. గతంలో 9 గంటలు ఇస్తామని వాగ్దానం చేసి ప్రస్తుతం 7 గంటలు కుడా ఇవ్వడం లేదు. అది కూడా అర్ధరాత్రులు ఇవ్వడం వలన విద్యుత్ షాక్ రైతులు మరణిస్తున్నారు విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు కాలిపొతే రైతుల నుండి వేలాది రూపాయలు వసూలు చేయడం, ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు తీసుకోవడం, వారలతరబడి కాలిన ట్రాన్స్‌ఫారాల స్థానంలో కొత్తవి బిగించకపోవడం వలన రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. ట్రాన్స్‌ఫారం కాలిపొతే వెంటనే పునరుద్దరించాలనే కమీషన్ ఉత్తర్వులు అమలు నోచుకోవడం లేదు. అందువలన సరఫరా లోపం వలన పంటలు నష్టపొతే డిస్కాంలు నష్టపరిహారం చెల్లించేవిధంగా నిబంధనలు రూపొందించాలని కోరుతున్నాము. | వ్యవసాయ రంగానికి ఉన్న ప్రాదాన్యతను దృష్టిలో ఉంచుకొని, లైసెన్సీ రైతులకు 7 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం జరుగుతున్నది. అవసరమైనప్పుడు బయటి రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేసి, పరిశ్రమలు, గృహ మరియు ఇతర వినియోగదారులకు విద్యుత్ తలు విధించైనా రైతులకు 7 గంటలకు తక్కువ కాకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం జరుగుతున్నది.<br>చెడిపోయిన ట్రాన్స్ ఫార్మర్ స్థానములో పని చేయుచున్న ట్రాన్స్ ఫార్మర్ ను మార్చటానికి APNPDCL “రైతుమిత్ర" నూతన కార్యక్రమాన్ని జనవరి 2013 నుండి ఏర్పాటు చేయడం జరిగినది. రైతులు 9440811222 నెంబరుకు చేసి ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయిన సమాచారం అందించినచో ఆ సమాచారం కంప్యూటర్ లో నమోదు చేసి సంబందిత క్షేత్ర స్థాయి అధికారులకు SMS ద్వారా అందించబడుతుంది. కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో 48 గంటల లోపు పని చేయు ట్రాన్స్ ఫార్మర్ ను సంస్థ యొక్క రైతు వాహనంతో |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | మార్చబడును. |
| 4. | గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా<br>గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా రోజులో 12 గంటలు కూడా వుండడం లేదు. అధికారికంగా డిస్కాంలు హైదరాబాద్‌కు ఒక పద్ధతి, వరంగల్ లాంటి నగరాలకు మరొక పద్దరి, మండల కేంద్రాలకు మరొక పద్ధతి గ్రామాలకు ఒక పద్ధతి చొప్పున కరెంటు కోతలు అమలు చేస్తు న్నారు బహిరంగంగా కూడా ప్రకటిస్తు న్నారు ఇది రాజ్యాంగం ప్రసాదించిన ప్రజలందరికి సమాన హక్కుకు భంగకరంగా వున్నది. కరెంటు ఎవరు వినియోగించుకున్న ఛార్జీలు కడుతున్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో నీటి అమలు చేయడం ఏ రాజ్యాంగంలో పేర్కొనబడింది? ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా లేకపోవడం వలన మంచినీటి కటకట ఏర్పడుతున్నది. అందువలన గ్రామాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయునట్లు ఆదేశాలు జారిచేయాలని కోరుతున్నాము. | విద్యుత్ డిమాండ్ మరియు సరఫరాల మధ్య వ్యత్యాసం లేనపుడు గ్రామాలకు 24 గంటల విద్యుత్ అందించడం జరుగుతున్నది. ప్రస్తు త పరిస్థితుల్లో పైన పేర్కొన్న వ్యత్యాసం ఎక్కువ కావడం వలన లైసేన్సీ గ్రామాలకు 24 గంటల విద్యుత్ అందించలేకపోతున్నది.<br>విద్యుత్ సరఫరా మరయు డిమాండ్ కు మధ్య వ్యత్యాసము ఉన్నప్పుడు వ్యవసాయ రంగాని ప్రధమ ప్రాధాన్యత ఇస్తూ విద్యుత్ వ్యవస్థను (Grid) నిర్వహించడం జరుగుతుంది. గౌరవ అర్జిదారు సూచించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోని తప్పని పరిస్థితుల్లో మాత్రమే విద్యుత్ కోతలు విధించడం జరుగుతుంది. |

**Replies to the Objections / Suggestions raised by the objectors Sl. No.137**

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 1. | వినియోగదారుల క్షేమము, రక్షణ దృశ్య మనవి చేయునది ఏమనగా 2013-14 సంవత్సరానికి విద్యుత్ ఛార్జీల పెంపుదల నిమిత్తము యొక్క సంస్థ వినియోగదారుల నుండి అభ్యంతరాల నిమిత్తము తేది 23.02.2013 న సమావేశము నిర్ణ యించినట్లు తెలిసినది. ఇట్టి క్రమములో మనవి చేయునది ఏమనగా - సమావేశము యొక్క స్థలము, సమయము, అభ్యంతరాలు తెలుపడానికి విధానము, మొదలగు వివరములు తెలుపగలరని మనవి. | గౌరవ కమిషన్ వారిచే, 2013-14 సంవత్సరానికి లైసెన్సీ సమర్పించిన సమగ్ర ఆదాయ ఆవశ్యకత మరియు దరల ప్రతిపాదనల పై తేది 23.02.2013 రోజున జిల్లా ప్రజాపరిషత్, వరంగల్‌లో ఉదయం గం. 10.30 నుండి గం.1.30 వరకు మరియు గం. 2.30 నుండి గం. 5.00 వరకు బహిరంగ రణ నిర్వహించడం జరుగుతుంది. 2013-14 సంవత్సరానికి లైసెన్సీ సమర్పించిన సమగ్ర ఆదాయ ఆవశ్యకత మరియు ధరల ప్రతిపాదనలపై అమూల్యమైన అభ్యంతరములు / సూచనలను మౌ కంగాకా వ్రాతపూర్వకంగాకా తెలుపవచ్చు. |

**Replies to the Objections / Suggestions raised by the objectors Sl. No.138 to 143**

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 1. | విద్యుత్ వల్ల జరిగే మానవ దుర్మరణాలకు చెల్లించే ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించి రూ.5 లక్షలకు పెంచాలి. FIR ను పంచనామా రిపోర్టును మాత్ర ఆధారంగా చేసుకొని చెల్లించాలి. డిస్కాంల లోపం వల్ల జరిగే దుర్మరణాలను రహదారి ప్రమాదాల కోవలో వలే కేసు నమోదు చేసి తత్సంబందిత బాద్యుల పై నల్ కేసును నమోదు చేసి నష్టపరిహారము చెల్లించాలి. విద్యుత్ ఘాతం వల్ల మరణించే ప్రతి ఒక్కరు గ్రామీణ పేద వ్యవసాయ కూలీలు మరియు వ్యవసాయదారులే. దుర్మరణం చెందే వ్యక్తుల వయసు 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు ఉంటుంది. విద్యును అభ్యసించే చిన్న పిల్లలు ఉంటారు. వారు దుర్మారం చెందగానే పిల్లల విద్య ఆగిపోతుంది. చనిపోయిన పేద వారి భార్య చేసే పని తద్వారా వచ్చే సంపాదన కుడా ఆగిపోయిన కారణంగా చదువుకునే పిల్లలు తమ వ్యవసాయ పనుల్లో పని చేస్తూ ప్రక్క వారికి కుడా కూలీకి వెళ్ళడం జరుగుతుంది. కనీసం దేశ భవిష్యత్తు కు ఆధారమైన విద్యకు అంతరాయం కలుగుచున్న కారణంగానైనా దుర్మరణాలకు సంబంధించి చెల్లించే మొత్తన్ని ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించి పెంచవలసిన భాద్యత సంబంధిత వర్గాల పైన, ప్రభుత్వం పైన ఉందని భావిస్తు న్నాము మానవతా దృక్పదంతోనే చూడాలి కాని, సాంకేతికత దృశ్య చూడకూడ దని విన్నవించుకుంటున్నాము. | డిస్కాంల లోపం వల్ల జరిగే ప్రమాదాలలో మరణించిన మనుషులకు రూ.1,00,000/- మరియు పశువులకు రూ.3,000/- చొప్పున నష్ట పరిహారమును చెల్లించడం జరుగుతుంది. |
| | పశువులు మరణించిన సందర్భాలలో గేదెలకు, ఆవులకు, ఎడ్లకు కనీస మొద్దాం రూ.25,000/- గా గొర్రెలకు, మేకలకు రూ.5,000/- చెల్లించాలి. ఆ పై నష్టము జరిగినచో పశువుల డాక్టర్ అంచనా మేరకు చెల్లించాలి. | |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
| --- | --- | --- |
| | పంటలు, గడ్డి వాములు మొదలగునవి కాలినప్పుడు సంబంధిత అధికారుల అంచనా మేరకు నష్టపరిహారము చెల్లించాలి. ప్రస్తు తంచెల్లించే రూ.3,000/- దుర్మరణం చెందిన పశువుల కళేబరాన్ని రవాణా చేసి పా పెట్టడానికి కుడా సరిపోవడం లేదు. రూ.3,000/- తీసుకోవడానికి సంబంధిత పత్రాలు తీసుకోని వచ్చి అధికారుల చుట్టూ ఖర్చులు ఇంతకన్నా ఎక్కువ అవుచున్న కారణంగా ఈ మొత్తన్ని చేయడానికి కుడా ఏ రైతు ముందుకు రావడం లేదు. | |
| 2. | విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలలో అసమానతల వల్ల దిగువ మధ్య తరగతి ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతుంది. 200 యూనిట్ల లోగా విద్యుత్ వినియోగించే దిగువ, మధ్య తరగతి వారి పై పెంపు ప్రతిపాదన 80 శాతంగా, మధ్య తరగతి వారు వినియోగించే 300 యూనిట్లకు 50 శాతంగా, 1000 యూనిట్లు వినియోగించే ధనికుల పై కేవలం 25 శాతం ఛార్జీలు పెంచే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయడాన్ని పరిశీలిస్తే ఏ వర్గాలకు మేలు చేసే విధంగా వుందో అర్థమవుతుంది. గమనించి ఉన్నత వర్గాల వారికి ఎక్కువ టారిఫ్‌ను, దిగువ మరియు మధ్య తరగతి ప్రజలకు తక్కువ టారిఫ్‌ను నిర్ణయించాలని APERC విన్నవించుకుంటున్నాము. | 2012-13 ధరల ఉత్తర్వులలో ఒప్పందపు లోడు ఆధారంగా రెండు ఉప-విభాగాలు ఏర్పాటు చేయడమైనది. తదుపది గౌరవ కమీషన్ వారు ప్రభుత్వం వారిచే భరించిన అదనపు సబ్సిడీ ఆధారంగా ఒప్పందపు లోడ్ 500 వాట్స్ కంటే ఎక్కువ ఉండి నెలకు 100 యూనిట్ల వినియోగం ఉన్న నియోగదారులకు టెలిస్కోపిక్ పద్ధతి ద్వారా 0-50 యూనిట్ల లబ్ధి చేకూర్చడమైనది. ప్రస్తు తమున్న గృహ వినియోగపుదారు స్లాబ్ విధానం సంక్లిష్టంగా ఉంది.<br>లైసెన్సీ హేతుబద్ధమైన ధరల విధానములో భాగంగా గృహ వినియోగదారుల క్యాటగిరికి ప్రస్తు తమున్న టెలిస్కోపిక్ విధానము స్థానములో -టెలిస్కోపిక్ విధానము ప్రతిపాదించడమైనది. తక్కువ చెల్లింపు సామర్థ్యం గల వినియోగదారులను దృష్టిలో పరగణలోకి తీసుకోని నెలకు 0-50 యూనిట్లు విద్యుత్ వినియోగం చేయు వారికి ప్రస్తు తం ఉన్న ధర యూనిట్ కు రూ.1-45 చొప్పున కొనసాగించుటకు ప్రతిపాదించడమైనది.<br>-టె స్కోపిక్ విధానంలో నెలలో వినియోగదారుడు వినియోగించిన విద్యుత్ వినియోగం ఆధారంగా చెల్లించవలసిన ధర ఆధారపడుతుంది. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | ఈ విధానం అధిక ధర చెల్లించకుండా ఉండుటకు తక్కువ విద్యుత్ వినియోగం చేసే విధంగా వినియోగదారులను ప్రోత్సహిస్తుంది మరియు తక్కువ వినియోగం ఉన్న వినియోగదారులు ప్రభుత్వ సబ్సిడీ పొందుతారు.<br>అదనంగా నాన్-టెలిస్కోపిక్ విధానము వినియోగదారుడు విద్యుత్ పొదుపు మార్గాలను అనుసరించుటకు ప్రోత్సహిస్తుంది తద్వారా గ్రిడ్ స్థాయి డిమాండ్ తగ్గి పీక్ లోడ్ కాలములో లైసెన్సీ గ్రిడ్ డిమాండ్ సమర్థవంతంగా నిర్వహించుటకు వీలుకలుగుతుంది. |
| 3. | APSEB డిస్కాంలుగా మార్చినప్పుడు విద్యుత్ సరఫరాను APCPDCLకు 46 శాతముగా, APSPDCLకు 13 శాతముగా, APNPDCLకు 18 శాతముగా, APEPDCLకు 13 శాతముగా విభజించినారు. అప్పటి నుండి ప్రస్తుత డిమాండ్‌ను పరిశీలిస్తే APCPDCL లో దాదాపు సంవత్సరానికి 10 శాతం నుండి 15 శాతం డిమాండ్ మిగతా ప్రాంతాలలో 5 శాతం డిమాండ్ మాత్రమె పెరిగింది. APSEB గా ఉన్నప్పటి ఉత్పత్తి కన్నా తరువాత పెరిగిన విద్యుత్ ఉత్పత్తిని క్షేత్రస్థాయి అవసరాలకు అనుగుణంగా కేటాయించక పోవడంవల్ల APCPDCL మరియు APNPDCL లాంటి విద్యుత్ పైన ఆధారపడిన వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వలేక రాత్రి వేళల్లో విద్యుత్ ఇవ్వడం ఎక్కువ సార్లు లోడ్ అధికం అయిన కారణంగా విద్యుత్ ట్రిప్ కావడం వోల్టేజీ హెచ్చు తగ్గులు కావడం (ఫ్లక్చుయేషన్స్) దిగుబడి పడిపోవుచున్నది. | 3rd Transfer Scheme బాగంగా ప్రభుత్వం జారి చేసిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం లైసెన్సీ యొక్క డిమాండ్ మేరకు ఉత్పత్తి సామ ఈ క్రింది విధంగా కేటాయించడంజరిగింది.<br>EPDCL – 16.89%, SPDCL – 22.83%, CPDCL – 43.52% మరియు NPDCL – 16.86%.<br>పై విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కేటాయింపును ప్రభుత్వం ఉత్తర్వులో GO Ms. No.53, Dt:28.04.2008 లో ఈ క్రింది విధంగా మార్పు చేయడం జర్గింది<br>EPDCL – 15.80%, SPDCL – 22.27%, CPDCL – 46.06% మరియు NPDCL – 15.87%. |
| | APCPDCL పరధిలో గతంలో వున్న అసెంబ్లీ నియోజక వర్గాల కన్నా జనాభా పెరిగిన కారణంగా (వివిధ జిల్లాల నుండి రైతులు, కార్మికులు వలసరావడం వల్ల) దాదాపు 10 అసెంబ్లీ నియోజక వర్గాలు ఎక్కువ కావడం వారికి సంబంధించిన విద్యుత్ నిష్పత్తిని డిమాండ్ తగ్గిన ప్రాంతాల నుండి | - |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | పెరిగిన ప్రాంతాలకే కేటాయించకపోవడంవల్ల ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురికావడమే కాకుండా అభివృద్ధి కూడా కుంటుపడుతుంది. కావున క్షేత్రస్థాయి డిమాం ను అనుసరించి పున:కేటాయింపులు జరపాలని APERC వారిని/ప్రభుత్వాన్ని కోరుచున్నాము. | |
| 4. | వ్యవసాయ మరియు గృహ విద్యుత్‌కు సంబంధించిన ట్రాన్స్‌ఫారాల్లో ఎర్తింగ్ నుండి న్యూట్రల్ వైర్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. కాని మెట్ట ప్రాంతాలలో ఏర్పరచిన విద్యుత్ ట్రాన్స్‌ఫారాల్లో ఎర్త్‌పిట్స్ లో తగినంత తేమ లేక అవి సరిగా పని చేయడం లేదు. వల్ల గ్రామాల్లో నిఇళ్ళకు, గృహోపకరణాలకు, షాక్ రావడం, వస్తువులు కాలిపోవడం, మనుషులు ప్రమాదాలకు లోను కావడం జరుగుతుంది. కావున ఎర్త్‌వైర్ కనెక్షన్‌లు ట్రాన్స్‌ఫార్మర్లలో నుండి కాకుండా నేరుగా సబ్-స్టేషన్‌ు నుండి సరఫరా చేయాలనీ విన్నవించుకుంటున్నాము. | నిధులు లేమి కారణంగా సబ్-స్టేషన్ నుండి ఎర్త్ తీగ లాగలేదు. ఒక్కొక్క ట్రాన్స్ ఫార్మర్లకు రెండు GI లేదా CI పైపులు వేసి బెంటోనైట్ పౌడర్‌ను ఎర్త్ గుంతలలో నింపి మంచి ఎర్తింగ్ కొరకు వేయటం జరుగుతుంది. |
| 5. | ద్యుత్ బిల్లులు చెల్లించడానికి డిస్కాంల వారు సరైన ఏర్పాట్లు గావించని కారణంగా వినియోగదారులు ఈ-సేవలు, -సేవల పై ఆధారపడి వాటికి సంబంధించిన ఛార్జీలు రూ.30/- పైగా ఒక్కొక్క బిల్లుకు చెల్లించవలసి వస్తుంది ఉదాహరణకు హైదరాబాద్‌లో గల VST దగ్గర ఉన్న బిల్లు చెల్లింపు కేంద్రంలో అన్ని పని వేళల్లో వినియోగదారులు పెద్ద పెద్ద వరుసలలో వుండడం వలన వారి సమయం వృధా అవుతుంది. ఆఫీస్‌కు సంబంధించిన పార్కింగ్ లేకపోవడంవలన వినియోగదారుల వాహనాలను ట్రాఫిక్ పోలీసులు తీసుకెళ్ళి చాలన్ వేయడం జరుగుతుంది. ఎన్ని సర్వీసులకు బిల్లు కలెక్షన్‌కు ఎంత మంది ఉద్యోగస్తులు ఉండాలో నిబంధనలు ఏర్పాటు చేసి అన్ని రకాల సౌకర్యాలతో వసూలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో వివిధ కాలనీల్లో బిల్లులువసూలు చేసే ఉద్యోగస్తులకుతగు | వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించడా డిస్కాం పరధిలో అన్ని ఆఫెస్సుల్లో మరియు ERO ఆఫెసుల్లో రెండు కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగినది. మున్సిపల్ పరదిలోని వినియోగదారుల సౌకర్యార్థం ఈ-సేవా కేంద్రాలలో విద్యుత్ బిల్లులు చెల్లించే సదుపాయం అదనంగా కల్పించబడినది. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | రక్షణ ఏర్పాటు చేయాలి. | |
| | ఈ-సేవలు, -సేవ లాంటి వారి వినియోగదారుని నుండి ఇప్పించే సేవా రుసుమును రూ.5/-కు కుదించాలి. అవుట్ సోర్సింగ్ పద్దతిలో మీటర్ రీడింగ్ తీసుకునే సామాన్య ఉద్యోగులకు ఇచ్చే వేతనం చాల తక్కువగా నిర్ణయించి ఈ-సేవా, -సీవ లాంటి పెద్ద సంస్థలకు అత్యధిక కమీషన్ నిర్ణయించడం అనైతికం. కావున APERCవారు ఈ విషయాలను కూలంకషంగా పరిశీలించి వినియోగదారునికి, చిన్న స్థాయి ఉద్యోగస్తు నికి మేలు విధంగా నిర్ణయం తీసుకోవాలని ప్రార్ధిస్తు న్నాం | డిస్కాం పరదిలోని ఈ-సేవా కేంద్రాలకు విద్యుత్ బిల్లు లు వసూలు చేసినందుకు ఎలాంటి లైసెన్సీ ఎలాంటి కమీషన్ చెల్లించడం లేదు. ఈ కమీషన్ నిర్ణయం డిస్కాం పరధిలో లేని అంశం. |
| | డిస్కాంలకు బిల్లు మొత్తం కన్నా ఎక్కువ మొత్తం వినియోగదారుడు చెల్లించిన సందర్భాలలో నెగటివ్ బ్యాలన్స్ గా తీసుకోని మరుసటి బిల్లు లో ఆ వినియోగదారునికి చెల్లించమని పంపిస్తు న్నారు దీనివల్ల నిరక్షరాస్యులైన వినియోగదారులు చెల్లించి తమ డబ్బును పోగొట్టు కొనే అవకాశం ఉన్నదున ఈ నెగటివ్ బిల్లు ను రద్దు చేయాలనీ APERC విన్న వించుకుంటున్నా ము. | వినియోగదారుని నుండి బిల్లు మొత్తం కన్నా ఎక్కువ మొత్తం వసూలు చేసే సందర్భాలు ఉండవు.<br>బిల్లు లు నెగటివ్ బ్యాలన్సు పరిగణలోకి తీసుకొని బిల్లు లు పంపిణి జరుగుతుంది. |
| 6. | వరంగల్, ప్రకాశం, శ్రీకాకుళం, మహబూబ్ నగర్ లాంటి జిల్లా ల నుండి ఉపాధి కొరకై వలస వెళ్ళిన పేద కులాల ఇళ్ళకు వెలది రూపాయల బిల్లు లు వేసి విజిలెన్స్ పోలీసు వారితో దాడులు చేయించి వలస కూలీలను భయభ్రాంతులను చేసి, జైళ్లలో పెడతామని బెదిరించి వినియోగించిన విద్యుత్ కు వేలాది రూపాయల బిల్లు లు వసూలు చేసుకుంటున్నారు. ఉదా: వరంగల్ జిల్లా మహబూబాబాద్ వాసి అయిన శంకర్ అనే గిరింజనుడు గత 10 సంవత్సరాల నుండి హైదరాబాద్ లోని బేగంపేట ప్రకాష్ నగర్ లో నివాసం ఉంటూ వలస | వినియోగదారుడి విద్యుత్ కనెక్షన్ రద్దు చేయకుండా, విద్యుత్ వినియోగించనప్పుడు గౌరవ కమీషన్ వారి ధరల ఉత్తర్వును అనుసరించి కనీస చార్జీలు విధించడం జరుగుతుంది. వినియోగదారుడు విద్యుత్ కనెక్షన్ అవసరం లేనప్పుడు అట్టి కనెక్షన్ ను రద్దు చేసుకోగలరు.<br>అర్జీదారుడు తెలిపిన వినియోగదారుని పూర్తీ వివరాలు అందించినచొ బిల్లు వివరాలను సమకూర్చడం జరుగుతుంది. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | కూలీగా బ్రతుకుతున్నాడు. మహబూబాబాద్ లో ఇతను తాళం వేసి వచ్చిన ఇంటికి రూ.15,000/- లకు పైగా బిల్లు వేసి వసూలు కూడా చేయడం జరిగింది. పేదలైన వలస కూలీల పై దౌర్జన్యాన్ని అరికట్టాలని APERC వారిని ప్రార్ధిస్తు న్నాము | |
| 7. | వ్యవసాయ విద్యుత్ వినియోగదారుల పై 2004 నుండి నీవు ఉచిత విద్యుత్ కు అర్హుడివి కావు అని వేలాది బిల్లు లువేస్తు న్నారు ఇదే వినియోగదారుల నుండి ప్రతి నెలా రూ.20/- పెరిగిన తరువాత రూ.30/- లను డిస్కాంల వారు వసూలు చేసుకోవడం జరిగింది. సర్వీసు వసూలు చేసుకొన్నపుడు లేని విద్యుత్ బిల్లు ఇప్పుడు ఎక్కడ నుండి వచ్చింది. ఉచిత విద్యుత్ కు తూట్లు కొట్టే క్రమంలో వసూలు చేయడం. | ప్రభుత్వం యొక్క ఉచిత విద్యుత్ విధానమును అనుసరించి గౌరవ కమీషన్ వారు జారి చేసిన ధరల ఉత్తర్వుల ప్రకారం DSM విధానములు కలిగిఉండి మెట్ట భూమి రైతులు 3 కనెక్షన్లు కాని అంతకంటే తక్కువ కలిగిన రైతులు మరియు మాగాణి 2.5 ఎకరాములు కంటే తక్కువ ఉన్న రైతులకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుంది. వ్యవసాయ వినియోగదారుల నుండి వినియోగ ఛార్జీల క్రింద గతములో నెలకు రూ.20/- చొప్పున 31-03-2011 వరకు వసూలు చేయడం జరిగింది. 01-04-2011 నుండి వ్యవసాయ వినియోగదారుల నుండి నెలకు రూ.30/- చొప్పున గౌరవ కమీషన్ ధరల ఉత్తర్వును అనుసరించి వసూలు చేయడం జరుగుతుంది. ఈ వినియోగదారుని ఛార్జీలు ఉచిత విద్యుత్ కు అర్హులైన మరియు ఉచిత విద్యుత్కు అర్హులు కాని వినియోగాదారుల నుండి వసూలు చేయడం జరుగుతుంది. |
| 8. | తాత్కల్ కనెక్షన్ల పేరిట రైతాంగంపై వేలాది రూపాయల బిల్లు లు వేయడం అనైతికం. గతంలో సరైన సమయంలో సర్- నిర్ణయించి వసూలు చేసుకోలేదనే కారణం పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు కోర్టుకు నిలుపుదల చేయించడం జరిగింది. కోర్టులకు వెళ్ళలేని సామాన్య రైతులపై వలస కూలీలపై డిస్కాంలు చేసే దౌర్జన్యాన్ని అరికట్టి అన్ని రకాల వ్యవసాయ | ప్రస్తు తము అమలులో ఉన్న ధర గౌరవ కమీషన్ వారిచే జారి చేయబడిన ధరల ఉత్తర్వును అనుసరించి కనెక్షన్లు అదే విభాగము క్రింద ఎటువంటి టారిఫ్ బిల్లు లు వసూలు చేయడం జరుగుటలేదు. 2011-12 సంవత్సరము నుండి కమీషన్ వారు LT-V (C) అనే ఉప-విభాగమును తొలగించడం |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | విద్యుత్ బిల్లు లనురద్దు చేయాలనీ APERC విన్నవించు కుంటున్నాము. | జరిగింది. |
| 9. | వ్యవసాయ వినియోగదారులు విద్యుత్ కనెక్షన్ కొరకు అప్లికేషన్‌పెట్టు కొన్న వెంటనే వారికి రసీదు ఇవ్వడమే కాకుండా వారికీ సంబంధించిన నమోదు చేసిన తేది మరియు సీరియల్ నెంబర్, సాంక్షన్ అయిన తేది మరియు సంఖ్యా అతనికి సంబంధించి సాంక్షన్ అయిన మెటీరియల్ వివరాలను కూడా తెలియ జేస్తూ ఇవ్వాలి. అట్టి పని పూర్తయిన వెంటనే అతని కనెక్షన్ రిలేజ్ చేసినట్లు గా మెటీరియల్ సహ్ అన్ని వివరాలతో అతనికి ఒక సర్టిఫికేట్ అందజేసి దానిలో అన్ని వివరాలు నమోదు చేసి ప్రతి పై అతని సంతకంతో ఆఫేసు రికార్డులలో భద్రపరచుకోవాలి. | వ్యవసాయ వినియోగదారులు విద్యుత్ కనెక్షన్ కొరకు అప్లికేషన్ పెట్టు కొన్న వారికి వెంటనే రసీదు ఇచ్చి లోని సంబంధిత వినియోగదారుల రిజిస్టర్ లో నమోదు చేయడం జరుగుతుంది. పరదిలోని సీనియారీటి ప్రకారం విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడం జరుగుతుంది. |
| 10. | పాత కనెక్షన్ లకు సిస్టం ఇంప్రూ మ్మెంట్ కొరకు కాని, ఇతర మరమ్మత్తు ల కొరకుగాని సామాను విడుదల చేసినచో తప్పకుండా తత్సంబంధించిన వినియోగాదారులాడే దృవీకరణ పత్రం పొందాలి. | విద్యుత్ పనుల కోసం సామానును విడుదల చేసే సందర్భంలో సంస్థలో అమలులో ఉన్న నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించడం జరుగుతుంది. పై సామాగ్రి దుర్వినియోగం అయినచొ సంబందిత అధికారుల పై చర్య తీసుకోవడం జరుగుతుంది. |
| 11. | మెట్ట 2 కనెక్షన్లు, మాగానికి 2.5 ఎకరాల లోపు ఉంటేనే ఉచిత విద్యుత్ వర్తిస్తు ంది కానీ జలాశయాల పరధిలో గల ఇటువంటి విపక్ష లేదు. కుటుంబ కమతమునకు ఉచిత విద్యుత్ వర్తింప చేయాలి. ఈ మధ్యకాలంలో చాల మంది రైతులు 2004 సంవత్సరం నుండి మీరు ఉచిత విద్యుత్‌కు అర్హులు కారు కనుక బిల్లు లుచెల్లించండి అని రూ.40 వేలకు పైగా ఒక్కొక్కరికి బిల్లు వేస్తు న్నారు మూడు రోజుల లోపున చెల్లించకుంటే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తా మని హెచ్చరిస్తు న్నారు ఎకరాలతో కరెంటు మోటార్ల సంఖ్యతో సంబంధం లేకుండా వ్యవసాయానికి | ప్రభుత్వం యొక్క ఉచిత విద్యుత్ విధానమును అనుసరించి గౌరవ కమీషన్ వారు జారి చేసిన ధరల ఉత్తర్వుల ప్రకారం DSM విధానములు కలిగిఉండి మెట్ట భూమి రైతులు 3 కనెక్షన్లు కాని అంతకంటే తక్కువ కలిగిన రైతులు మరియు మాగాణి 2.5 ఎకరాములు కంటే తక్కువ ఉన్న రైతులకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుంది. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | వాడే విద్యుత్‌ను చితంగా సరఫరా చేయాలి. కార్పోరేట్ వ్యవసాయదారుల నుండి మాత్రమే బిల్లు లు వసులు చేసుకోవాలి. IT రైతుల పేరున ఎవరికీ బిల్లు లనుపేయరాదని APERC వారిని ప్రర్థిస్తు న్నాం | |
| 12. | ఇటీవల మీరు పలు బహిరంగ విచారణలు జరిపి ప్రజా సమస్యలకు సానుకూలంగా స్పందించి చేసిన ఎర్లియర్ డైరె దొంగతనము జరిగినప్పుడు లైసెన్సీలు (డిస్కాంలు) వెంటనే స్పందించి పోలీసు కంప్లైంట్‌చేసి అందుబాటులో ఉన్న ఇతర ట్రాన్స్ ఫార్మర్ నుండి తాత్కాలిక సరఫరా చేయాలని మరియు పాడైపోయిన ట్రాన్స్ ఫార్మర్ కు సంబంధించిన సమాచారము పాడైపోయిన స్థలము మరియు డివిజన్ ఆఫీసులో ప్రదర్శన సూచికలను నల్లబల్లలపై నమోదు చేయవలెనని లైసెన్సీలకు సూచనా చేసినారు. ఈ చర్యకు మీకు మేము కృతజ్ఞత తెలుపుచున్నాము. క్షేత్ర స్థాయిలో ఇది అమలు కావడం లేదు. అమలుకు తగిన చర్యలు తీసుకోగలరు. కాని ఇంతవరకు దొంగతనము జరిగిన DTRల పై డిస్కాంలు సరిగా స్పందించడం లేదు. DTR దొంగతనము గురించి సమాచారము తెలిసిన వెంటనే సంబంధిత సిబ్బంది SI గారికి సమాచారము ఇచ్చి తగు చర్యకై రోజువారి నివేదిక SI గారు తీసుకోని పునరుద్ధరణ భాద్యతను SI గారిపై ఉండేటట్టుగా తమరు డిస్కామ్లను ఆదేశించగలరని విజ్ఞప్తి చేయుచున్నాము. | డిస్కాం పరదిలోని ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనం జరిగినప్పుడు అధికారులు స్పందించి స్థానిక స్టేషన్లో ఫిర్యాదు నమోదు చేయడం జరుగుతుంది. తాత్కాలికంగా దొంగలించ బడిన ట్రాన్స్ ఫార్మర్ లోడుని సమీపంలోని ట్రాన్స్ ఫార్మారుకి మార్చడం జరుగుతుంది. |
| 13. | మీరు CGRF వారికి చేసిన సూచనలు రైతాంగానికి చాలా మేలు చేసివిగా ఉన్నవి. BKS కృతజ్ఞతలు తెలుపుచున్నది. మీరు చేసిన సూచనల ప్రకారం వినియోగదారులకు హక్కులు మరియు భాద్యత గురించి స్థానిక దినపత్రికల ద్వారా కర పత్రాల ద్వారా పాటశాలల ద్వారా వినియోగదారులను | డిస్కాం పరదిలోని ఐదు జిల్లా లలో CGRF వారు వినియోగదారుల హక్కులు మరియు భాద్యత గురించి స్థానికంగా సమావేశాలు నిర్వహించి వినియోగదారులను చైతన్యపర్చడం జరిగినది. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | జాగ్రుత పరచాలని చెప్పారు. కాని ఇప్పటివరకు అటువంటి చర్యలు డిస్కాంల ద్వారా చేపట్టుటకు సరిగా జరగలేదు. విద్యుత్ బిల్లుల వెనకాల తెలుగు బాషలో (SoP) గురించి వినియోగదారుల హక్కులు మరియు భాద్యతల గురించి ముద్రించినచో ప్రతి వినియోగదారునికి సరిఅయిన అవగాహనకు వచ్చే అవకాశముందని BKS భావిస్తుంది | |
| 14. | వ్యవసాయ వినియోగదారుల ఫిర్యాదులు DTR చెడిపోయిన సందర్భాలలో వ్రాత పూర్వకంగా ఇవ్వడంలో రైతంగము విఫలము చెందుతున్నారు. ఒకవేళ ఇచ్చినా సంబంధిత అధికారులు ఫిర్యాదులు నమోదు చేయడము లేదు. సేవలో ఎంత ఆలస్యము జరిగినా CGRF వారికి కంప్లైంట్ ఇవ్వలేక పోవుచున్నారని ఆల్ ఇండియా ట్రిబ్యునల్ చైర్మన్ గౌరవనీయులైన జస్టిస్ కరపాగా వినాయగం గారు హైదరాబాద్ వచ్చిన సంధర్భంలో APERC వారి దృష్టికి BKS తీసుకువచ్చింది. ఇట్టి విషయంలో అక్కడే ఉన్న APCPDCL - CMD గారైన కృష్ణ బాబు గారు స్పందించి 4 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఒక ఆన్-లైన్ కంప్లైంట్ నంబరు కేటాయిస్తామని ప్రముఖ పత్రికల ద్వారా తెలియచేయడం జరిగింది. కాని ఇంతవరకు అట్టి నంబర్ ఎక్కడా ఉపయోగానికిరాలేదు. కావున వెంటనే అట్టి నంబర్ అందుబాటులోకి తీసుకువచ్చి నిరక్షరాస్యులైన అమాయకులైన రైతాంగానికి చేయుట నివ్వాలని BKS, APERC వారికి విన్నవించుకుంటున్నది. | చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానములో పని చేయుచున్న ట్రాన్స్ఫార్మర్‌ను మార్చటానికి APNPDCL "రైతు " నూతన కార్యక్రమాన్ని జనవరి 2013 నుండి ఏర్పాటు చేయడం జరిగినది. రైతులు 9440811222 నెంబరుకు చేసి ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన సమాచారం అందించినచో ఆ సమాచారం కంప్యూటర్‌లో నమోదు చేసి సంబందిత క్షేత్ర స్థాయి అధికారులకు SMS ద్వారా అందించబడుతుంది. కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో 48 గంటల లోపు పని చేయు ట్రాన్స్ఫార్మర్‌ను సంస్థ యొక్క రైతు- వాహనంతో మార్చబడును. |

## Replies to the Objections / Suggestions raised by the objectors Sl. No.144

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 1. | ప్రతిపాదించిన ఛార్జీలు : చిన్నతరహా పరిశ్రమలను LT-3 (B) HT-1 కలిపి ఒకేసారి రూ. 6-49 పైసలు మరియు టైం-ఆఫ్-డే రూ.8-44 పైసలు పెంపుదలకు ప్రతిపాదించడం హేతుబద్ధం కాదని తెలియజేస్తు న్నాము ప్రస్తు తము మీరు వసూలు చేస్తు న్న ఫిక్స్ ఛార్జీలు ఇంత క్రితమే HT రూ.37 నుండి రూ.50 పెంచినారు. ఈ ప్రతిపాదన వల్ల పరిశ్రమల పై పడుతున్న అధిక భారం ఈ విధముగా ఉంటున్నది.<br>1) LT పరిశ్రమలు 34% అదనపు భారం 607 కోట్ల రూపాయలు.<br>2) HT పరిశ్రమలు 40% అదనపు భారం 4728 కోట్ల రూపాయలు.<br>ప్రస్తు తం విద్యుత్ సంక్షోభం వల్ల రాష్ట్రంలో 18,000 చిన్న తరహా పరిశ్రమలు ముతపడినవి. ఇంకా వందల ఫ్యాక్టరీలు మూసివేయడానికి సిద్ధంగా వున్నవి.<br>సంస్థ మనుగడకు చిన్న తరహా పరిశ్రమల పైన అతిగా భారం పడకుండా విద్యుత్ రెట్ల పెంపుదలకు మేము వ్యతిరేకం కాదు. అది పెద్ద విద్యుత్ ఉత్పత్తి దారుల సంక్షేమం కొరకు వారి వద్ద నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి, పరిశ్రమల పైన అధిక ధరలు రుద్ది సంక్షోభం లోనికి నేట్టవలదని కోరుచున్నాము. మీరు ప్రతిపాదించిన విద్యుత్ చార్జీలు చిన్న తరహా పరిశ్రమలకు అతి భారమైన విషయమైన నిరంతరం, 100%, 24x7 రోజులు విద్యుత్ సరఫరా చేసినట్లయితే ఉత్పత్తి పెంచుకొని కొంత మేర నష్టం తగ్గించు కోవటానికి వీలవుతుంది. | ప్రస్తు త సంవత్సరం అమలు లో ఉన్న గౌరవ కమీషన్ వారిచే జారీ చేయబడిన ధరల ఉత్తర్వులో LT-III పరిశ్రమలకు ఒప్పందపు లోడు పరిమితి 75 HP నుండి 100 HP వరకు పెంచడం జరిగింది. చిన్న పరిశ్రమలను దృష్టిలో ఉంచుకొని పై LT పరిశ్రమలకున్న గరిష్ట ఒప్పందపు లోడు పరిమితి 100 HP లో, 2013-14 సంవత్సరపు సమగ్ర ఆదాయ ఆవశ్యకత మరియు ధరల ప్రతిపాదనలలో ఎటువంటి మార్పును ప్రతిపాదించలేదు.<br><br>సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచే ఉద్దేశం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన GO No.39, Dt:26.09.2012లో సోలార్ విద్యుత్ విధానం ప్రకటించడం జరిగింది. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | |
| | ప్రతి పారిశ్రామిక వాడలోను సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించి, మరియు పారిశ్రామిక వాడలకు అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుండి పరిశ్రమలు నేరుగా విద్యుత్ కొనుగోలుకు అనుమతించినట్లయితే కొంత వరకు సంక్షోబము నుండి బయటపడవచ్చని భావిస్తున్నాము  ఆలస్యంగా చెల్లించిన బిల్లు లకు అపరాధ రుసుము నెలకు 1.5% లేదా రూ.250 ఏది ఎక్కువ అయితే అది వసూలుకు చేసిన ప్రతిపాదనను ఉపసంహరించు ఇప్పుడు ఉన్న అపరాధ రుసుము యధాతధంగా వుంచ గొరుతాము. | ప్రస్తు తమున్న నియమ నిబంధనల ప్రకారం కనీసం 1 MW కనేక్టేడ్ లోడు కలిగిన వినియోగదారులకు మాత్రమే Open Access లో విద్యుత్ ను వినియోగదారుడు ఎవరివద్ద నుండి అయినా కొనుగోలు చేయవచ్చు. LT-3 పరిశ్రమలకు అపరాధ రుసుము నెలకు 1.5% లేదా రూ250-00 ఏది ఎక్కువ అయితే అది అనేది ప్రస్తు తం అమలులో ఉన్న ధరల ఉత్తర్వు 2012-13 లో ఉన్నది.  LT-3 పరిశ్రమల అపరాధ రుసుము రేటు లో ఎలాంటి పెంపు ప్రతిపాధించలేదు.  అపరాద రుసుము విధించు టకు ముఖ్య ఉద్దే శం వినియోగదారుడిని విద్యుత్ బిల్లు గడువు లోపల చెల్లించే విధంగా చేయడం మాత్రమే కాని ఆదాయం ఆర్జించడం ఉద్దే శంకాదు. |
| | వద్ద నుంచి పొందిన విద్యుత్ సర్వీసును పరిశ్రమకు అవసరం లేనప్పుడు మీకు సరండర్ చేయడానికి మేము ప్రతిపాదనలు పంపితే 10 నెలలు అయినా పరిష్కరించడం లేదు.  మాకు రావలసిన డిపాజిట్లు అదే ప్రదేశంలో వాడకం దారుకు బదిలీ చేయమని చెప్పినా నెలల తరబడి పెండింగ్ లో ఉంచుతున్నారు.  సర్విస్ సరండర్ ప్రతిపాదన పంపిన వెంటనే పరిష్కరించ వలసిందిగా కోరుచున్నాము. | గౌరవ కమీషన్ వారిచే ఆమోదించబడిన విద్యుత్ సరఫరా నియమ నిబంధనల (GTCS) ప్రకారం, వినియోగదారునికి విద్యుత్ సరఫరా ప్రారంభించిన నాటి నుండి కనీసం 2 సంవత్సరాల వరకు ఆ సర్వీసును రద్దు చేయటం జరగదు. వినియోగదారుని సర్వీసు 2 సంవత్సరాలు పూర్తీ అయిన వినియోగదారుడు కనీసం ఒక నెల నోటిసు ఇచ్చి అట్టి సర్వీసును రద్దు చేసుకోవచ్చు.  సర్వీసు రద్దు చేసినప్పుడు వినియోగదారుడు నుండి విద్యు బకాయిలు ఉన్నట్లయితే వాటికి సంస్థ వద్ద ఉన్న సెక్యూరిటి డిపాజిట్ ను సర్దుబాటు చేసి ఇంకనూ వినియోగదారుడికి చెల్లించ వలసి ఉంటె ఆ మొత్తం |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | చెల్లించడం జరుగుతుంది. పై మొత్తం వినియోగదారుడు కోరినట్లయితే అతని మరి యొక సర్వీసు బిల్లు కు సర్దుబాటు చేయడం జరుగుతుంది. పై విషయంలో గౌరవ వినియోగ దారునికి అసౌకర్యము కలిగినచో NPDCL అధికారులను సంప్రదించి తగు న్యాయం పొందగలరు. |
| | ప్రతి సారి విద్యుత్ చార్జీలు ఇలా పెంచుకుంటూ పోతే అంతం ఎక్కడ? ఈ భారంతో చిన్న తరహా పరిశ్రమల మనుగడ సాధ్యమా? దేశ పురోభివృద్ధి కి మరియు లక్షల మంది ఉపాది కల్పిస్తు న్న చిన్న తరహా పరిశ్రమలను కుంతుపరవద్దని, ప్రతిపాదించిన ఛార్జీలు బేషరతుగా ఉపసంహరించుకొని నిరంతరం విద్యుత్ సరఫరా చేయవలసినదిగా యుత గౌరవ నీయులైన ఎలక్ట్రి సిటి రెగ్యులేటరి కమీషన్ సెక్రటరీ కోరుచున్నాము. | గౌరవ కమీషన్ వారు ఆమోదించిన ధరల ఉత్తర్వు 2012-13 ప్రకారం రూ.4-71/యూనిట్ గా ఉన్న NPDCL విద్యుత్ సరఫరా వ్యయం 2013-14 సంవత్సరానికి రూ.5-35/యూనిట్ గా అవుతుందని అంచనా వేయడమైనది. విద్యుత్ సరఫరా వ్యయంలో పెరుగుదల మూలంగా తప్పని పరిస్థితులలో విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన గౌరవ కమీషన్ వారి ముందు ఉంచడమైనది. |
| | అభ్యంతరదారు వ్యక్తిగతంగా హాజరై విన్నవించుకొదలచినారు. | - |

## Replies to the Objections / Suggestions raised by the objectors Sl. No.145

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>అభ్యంతరములు / సూచనలు</th><th>సమాధానములు</th></tr>
<tr><td>1.</td><td>వినియోగదారుల ప్రతినిధి ఏర్పాటు<br>(ఖాలీగా వున్న) చేయగలరు CGRF</td><td>రవ కమీషన్ వారు నియమించిన వినియోగదారుల ప్రతినిధి స్థానం కాల పరిమితి డిసెంబర్ 2012తో ముగిసినది. ప్రస్తు తంNPDCL CGRF వినియోగదారుల ప్రతినిధి స్థానం ఖాలీగా ఉంది. CGRFలోని వినియోగదారుల ప్రతినిధి నియామక అంశము గౌరవ కమీషన్ వారి పరిదిలోనిది.</td></tr>
<tr><td>2.</td><td>కార్మిక సంఘ నాయకులు సంఘం విధులను నిర్వహించటానికి అనుమతి పొందిన వివరములు</td><td>
<table>
<tr><th>కార్మిక సంఘం పేరు / రిజిస్ట్రే షన్ నెం</th><th>అనుమతి పత్రం</th></tr>
<tr><td>APEE యునియన్ (రిజిస్ట్రే షన్ నెం1104)</td><td>NOO (CGM-HRD) Ms.No.514, Dt:23.01.2013</td></tr>
<tr><td>APSEE యునియన్ (రిజిస్ట్రే షన్ నెం327)</td><td>NOO (CGM-HRD) Ms.No.515, Dt:23.01.2013</td></tr>
<tr><td>TNVKS (రిజిస్ట్రే షన్ నెం1245)</td><td>NOO (CGM-HRD) Ms.No.516, Dt:23.01.2013</td></tr>
<tr><td>TRVKS (రిజిస్ట్రే షన్ నెంH-58)</td><td>NOO (CGM-HRD) Ms.No.523, Dt:29.01.2013</td></tr>
</table>
</td></tr>
<tr><td>3.</td><td>HT - LT తాత్కాలిక సరఫరా పునరుద్దరించుట</td><td>LT మరియు HT తాత్కాలిక సరఫరా పూర్తిగా తొలగించుటకు లైసెన్సీ యొక్క సమగ్ర ఆదాయ ఆవశ్యకత మరియు ధరల ప్రతిపాదనలో ప్రతిపాదన చేయలేదు. LT తాత్కాలిక సరఫరాలో రెండు ఉప-విభాగాలు కలుపుతూ ఒకే విభాగము క్రిందకు చేర్చడమైనది. HT తాత్కాలిక సరఫరాను కొనసాగిస్తూ ప్రత్యేకమైన ధరను ప్రధిపాదించడమైనది</td></tr>
</table>